జిల్లా ఎస్పిగా అద్నాన్ నయీమ్ ఆస్మీ

విశాఖ డిసిపి-1గా అజిత బదిలీ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

జిల్లా ఎస్‌పిగా అద్నాన్ నయీమ్ ఆస్మీ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ఎస్‌పిగా పని చేస్తున్న అజిత వేజెండ్ల విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్-1గా బదిలీ అయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కేంద్రంగా ఏర్పడ్డాక మూడో ఎస్‌పిగా నయీమ్ నియమితులయ్యారు.

వర్షం జోరు.. జనం బేజారు..!

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గడిచిన 24 గంటలుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షంతో రెండు జిల్లాల ప్రజానీకం బెంబేలెత్తుతోంది. శనివారం ఉదయానికి 'పశ్చిమ'లో 41.3 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదవ్వగా ఉండి మండలంలో 67.2, యలమంచిలిలో 64.6 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. ఏలూరు జిల్లాలో 21.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కొయ్యలగూడెంలో 54.6, వేలేరుపాడులో 46 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఆగకుండా వర్షం కురుస్తుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ప్రస్తుతం రెండు జిల్లాల్లోనూ ఖరీఫ్ సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 80 శాతానికిపైగా నారుమడులు పూర్తవ్వగా, నాట్లు సైతం ముమ్మరంగా వేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో నారుమడులు, నాటిన నాట్లు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. మరో రెండు రోజులు ఇలాగే వర్షం కురిస్తే ముంపు సమస్య తప్పదని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే నారుమడి, నాట్లు, దుక్కు వంటి ఖర్చులు కింద ఎకరాకు రూ.పది వేలకుపైగా రైతులు పెట్టుబడులు పెట్టారు. ఈ దశలో నారుమడులుగాని, నాట్లుగాని దెబ్బతింటే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడనుంది. నారుమడులు ముంపునకు గురైతే నారు సమస్య ఏర్పడుతుందని రైతులు కలత చెందుతున్నారు. మరోపక్క ఎగువ రాష్ట్రం మహారాష్ట్రలో భారీగా వర్షాలు కురుస్తుండటంతో గోదావరికి వరద నీరు పెద్దఎత్తున చేరుతోంది. శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఎగువ కాపర్ డ్యామ్ వద్ద 27.180 మీటర్లకు నీటిమట్టం చేరింది. దీంతో దాదాపు లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎగువ కాపర్ డ్యామ్ వద్ద 30 మీటర్లకు నీటిమట్టం చేరితే కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో రహదారులపైకి వరదనీరు చేరనుంది. దీంతో దాదాపు 20కుపైగా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడనుంది. కొయిదా, గొమ్ముగూడెం వంటి గ్రామాలు వరద నీరు చుట్టుముట్టే పరిస్థితి రానుంది. దీంతో విలీన మండలాల్లోని గ్రామాలకు వరద ఇబ్బందులు తలెత్తే ప్రమాదం పొంచి ఉంది. గడిచిన రెండేళ్లుగా వరదలకు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు తీవ్రంగా నతమతమవుతున్నారు. పునరావాస శిబిరాల్లో, కొండలు, గుట్టలపై నెలలు తరబడి తలదాచుకుంటున్నారు. గతానుభవాలను గుర్తు చేసుకుని గోదావరి వరద పేరు చెబితే అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. అదే సమయంలో ఈ మండలాల్లో పంటలు వేయాలంటే రైతులు జంకుతున్నారు. వరదొస్తే పంటలు ముంపునకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, తీవ్రంగా నష్టపోతామని ఆందోళనలో ఉన్నారు. జులై, ఆగస్టు నెలలు గడిచేవరకూ వరద భయం పొంచి ఉండటంతో అక్కడి జనంలో హైటెన్షన్ కొనసాగుతోంది.

ఉండి : కాపులపేటలో రోడ్డుపైనే నిలిచిపోయిన నీరు

'పశ్చిమ'లో 41.3, ఏలూరు జిల్లాలో 21.7 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదు

వర్షాలతో ఖరీఫ్ నారుమడులు, నాట్లపై ప్రభావం-ఆందోళనలో రైతులు

ఎగువన భారీ వర్షాలతో గోదావరికి వరదపోటు

'పోలవరం' ఎగువ కాపర్ డ్యామ్ వద్ద 27 మీటర్లు దాటిన నీటిమట్టం

దిగువకు లక్ష క్యూసెక్కుల నీరు విడుదల

ఎడతెరిపిలేని వర్షం.. జనజీవనం అస్తవ్యస్తం

ప్రజాశక్తి - ఉండి

రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఉండి గ్రామంలోని కాపులపేట, హైస్కూల్ రోడ్డు, వాటర్ ట్యాంక్ రహదారి తదితర ప్రాంతాలు జలమయం కావడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోకాళ్ల లోతు నీటిలో ప్రయాణించడం వల్ల మోటారు సైకిళ్ల ఇంజిన్లలోకి నీరెళ్లి చెడిపోతున్నాయని వాహనదారులు లబోదిబోమంటున్నారు. రైల్వేగేటు ప్రాంతంలో రోడ్లు గుంతల మయం కావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బురద నీరు రోడ్లపైకి చేరడంతో హైస్కూల్‌కు వెళ్లే విద్యార్థులు నానావస్థలు పడుతున్నారని, తక్షణం ఆ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

పెనుమంట్ర: మండలంలో శనివారం తెల్లవారుజాము నుండి విస్తారంగా కురిసిన వర్షానికి పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండలంలో 29.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. మార్టేరులో కోడేరు-ఆచంట రోడ్డు, వెలగలేరు, సత్యవరం, కొయ్యేటిపాడుల్లో రోడ్లు బురదమయంగా మారాయి.

ఆకివీడు: శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. ఈదురుగాలులు వీయడంతో పలుచోట్ల చెట్లు రోడ్లపై పడ్డాయి. అధికారులు అత్యవసర ప్రాతిపదికన చెట్లు తొలగించడంతో సమస్య తలెత్తలేదు. పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఫలితంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల చెరువుల్లో చేపలు తేలిపోయాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి.

పాలకొల్లు: పాలకొల్లులో శనివారం తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. వరుసగా రెండో రోజు ఈదురుగాలులతో వర్షం కురవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వర్షం కారణంగా రోడ్లపైకి నీరు చేరింది. పలుచోట్ల రోడ్లు చెరువులను తలపించాయి. ఉదయం ఉద్యోగాలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శనివారం వారపు సంత వర్షం కారణంగా వెలవెలబోయింది.

రోడ్డుపై విరిగిపడిన చెట్టు

నరసాపురం: జిల్లాలో శనివారం ఉదయం 8 గంటల వరకూ గడిచిన 24 గంటల్లో నమోదైన వర్షపాతం వివరాలిలా ఉన్నాయి. భీమవరంలో 70.6 మిల్లీమీటర్లు, ఉండి 67.2, నరసాపురం 64.6, యలమంచిలి 64, పాలకొల్లు 55.4, ఇరగవరం 54, ఆకివీడు 50.2, మొగల్తూరు 49.2, అత్తిలి 47.8, పాలకోడేరు 40.8, ఆచంట 40.2, పోడూరు 33.6, వీరవాసరం 30.2, పెనుమంట్ర 28.4, పెనుగొండలో 26.6 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా 41.3 మిల్లీమీటర్లు సగటు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం : కలెక్టర్

ప్రజాశక్తి - నరసాపురం

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, పిల్లలను విద్యావంతులను చేయడంపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం మండలంలోని వేములదీవి ఈస్ట్ గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ కలెక్టర్‌ను కలిసి బుద్ధుని విగ్రహ ప్రతిమను బహూకరించారు. ఈ సందర్భంగా వేములదీవి తుపాన్ రక్షిత భవనంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఎ నాయకర్ మాట్లాడుతూ తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. గత ఐదేళ్లలో మత్యకారులు ఎవరికీ సబ్సిడీపై బోట్లు, వలలు అందించలేదన్నారు. తీరప్రాంత వాసుల చిరకాల కోరిక ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. గ్రామస్తురాలు తిరుమాని సీతామహాలక్ష్మి మాట్లాడుతూ బియ్యపుతిప్పలో యువకుడు వేటకు వెళ్లి గోదావరిలో పడి చనిపోతే డెత్ సర్టిఫికెట్ లేదని నష్ట పరిహారం అందించలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మైలా వసంతరావు మాట్లాడుతూ శ్మశానవాటిక సమస్యను తీర్చాలన్నారు. సబ్సిడీపై ఇస్తున్న 300 లీటర్ల డీజిల్ సరిపోవడం లేదని, వెయ్యి లీటర్లు ఇవ్వాలని కోరారు. తమకు తరచూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ వస్తుందనే కారణంతో వేట భృతి నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాతాడి ఉమ మాట్లాడుతూ తాగునీరు లేదనే కారణంతో ఈ ప్రాంతంలో ఉన్న గురుకుల పాఠశాలను తీసుకెళ్లి నరసాపురంలో ఏర్పాటు చేశారని, దీనివల్ల విద్యార్థుల సంఖ్య తగ్గిపోయిందని తెలిపారు. నరసాపురం తీరప్రాంత గ్రామాలకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రతిరోజూ తాగునీరు అందించాలన్నారు. నల్లి క్రీక్‌పై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఉంగరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక మహిళలకు లేసు అల్లికలపై మంచి ప్రావీణ్యం ఉందని, సరైన ఉపాధి లేక ఆ వృత్తిని సైతం వదిలేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. అడ్డాల శ్రీను మాట్లాడుతూ గతంలో మూసివేసిన సర్దుకొడప ప్రాథమిక పాఠశాలలను తెరిపించాలని కోరారు. చినమైనవాని లంక మార్గంలో కాలువపై వంతెన నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ తీర ప్రాంతంలో మత్స్యకారుల జీవనశైలి, వారి నడవడిక పద్ధతులను తెలుసుకునేందుకే ఈ ముఖాముఖి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పిల్లలను విద్యావంతులను చేయాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ రూపొందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రమాదవశాత్తూ మత్స్యకారులు మృతి చెందితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు వీలుగా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. డ్రెయిన్ల ప్రక్షాళన, వాటిపై వంతెనల నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎం.అచ్యుత అంబరీష్, జిల్లా మత్స్య శాఖాధికారి ఆర్‌విఎస్.ప్రసాద్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అండ్రాజు చల్లారావు, నేతలు తిరుమాని సీతామహాలక్ష్మి, మాజీ ఎంపిపి కొండేటి రామకృష్ణ, వసంతరావు, కొప్పాడ రవీంద్రనాథ్‌ఠాగూర్, ఉంగరాల నాగేశ్వరరావు, తిరుమాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తూతూమంత్రం.. తాత్కాలికం..!

ఓ పక్క నిత్యావసరాల ధరల మోత.. మరోపక్క వర్షాల కష్టనష్టాలు.. జిల్లా వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇక ఇసుక ధర కొత్త ప్రభుత్వ పాలనలోనూ వీడని కష్టంగానే మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గోదావరి వరద పోలవరం నిర్వాసితులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది.

నిత్యావసరాల ధరల మోత మోగుతోంది. అదే సమయంలో మేమేమీ తక్కువ కాదంటూ కూరగాయల ధరలు భగభగమండుతున్నాయి. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం తల్లడిల్లుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు వర్తకులతో సమావేశాలు నిర్వహించి ధరల నియంత్రణకు సహకరించాలని విజ్ఞప్తులు చేశారు. ఆపై పట్టణాల్లోని రైతుబజార్లలో బియ్యం, కందిపప్పు సబ్సిడీ ధరకు విక్రయించేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఆర్భాటంగా ప్రారంభించారు. ఇంతవరకూ బాగానే ఉంది. మరి మిగిలిన నిత్యావసరాలు, కూరగాయల ధరల సంగతేంటో అధికారులు, పాలకులే చెప్పాలి. ఈ ప్రత్యేక కౌంటర్లు పట్టణాల్లోనే ఉండడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ధరల భారం నుంచి ఉపశమనం అందని ద్రాక్షగానే మిగిలింది. ఇప్పటికైనా ప్రభుత్వం రేషన్‌దుకాణాల ద్వారా బియ్యంతోపాటు కందిపప్పు, పంచదార, నూనె వంటి నిత్యావసరాలు సబ్సిడీపై అందిస్తే కచ్చితంగా ప్రజలంతా ఎంతోకొంత ధరాభారం నుంచి ఉపశమనం పొందుతారు. అంతేగాని తూతూమంత్రంగా పట్టణాల్లోని రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం తూతూమంత్రపు చర్యలేనని పరిశీలకులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు.

ఇక వర్షాలు డెల్టాలో, మెట్టలో సాగు పనులు ముమ్మరానికి దోహదం చేశాయి. అదే సమయంలో రోడ్లు అధ్వానం, మురుగు డ్రెయిన్లలో సిల్టు తీయకపోవడంతో కొద్దిపాటి వర్షానికే పరిస్థితి ఇబ్బందికరంగా తయారవుతోంది. ఇదే సమయంలో పారిశుధ్యం క్షీణించడంతో జనం బెంబేలెత్తుతున్నారు. గ్రామాల్లో జలుబు, జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఈ క్రమంలో అపారిశుధ్యం వల్ల డయేరియా వంటివి ప్రబలే ప్రమాదముందని ఆందోళన చెందుతున్నారు. పారిశుధ్య కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలని పంచాయతీలకు ఆదేశాలిచ్చి చేతులు దులుపుకోవడం తప్ప వాటికి నిధులిచ్చి ముందుకు నడిపే ప్రయత్నం పాలకుల వైపు నుంచి పెద్దగా ఉండడం లేదు. ఈ క్రమంలో గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టడంతోపాటు డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపర్చడం, పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచడం, డంపింగ్ యార్డుల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడితే తాత్కాలిక ఉపశమనంతోపాటు భవిష్యత్తులో సమస్యలకు ఒకింత శాశ్వత పరిష్కారం లభిస్తుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఇక గోదావరి వరద పోలవరం నిర్వాసితులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలు ఎలా గడుస్తాయా అని అక్కడి ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు నిత్యావసర సరుకులు జిల్లా అధికారులు తరలించి నిల్వ పెట్టారు. ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి ఆ రెండు మండలాల్లో పర్యటించి గోదావరి వరదొచ్చినా ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతవరకూ బాగానే ఉంది. అయితే ఈ సమస్య నుంచి తమకు శాశ్వత విముక్తి ఎప్పుడని పోలవరం నిర్వాసితులంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. తమకు పరిహారం, ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పిస్తే ముంపు గ్రామాల్లో ఎందుకు ఉంటామని ప్రశ్నిస్తున్నారు. ఆ దిశగా చంద్రబాబు ప్రభుత్వం ఏ మేరకు చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలి.



ఇక ఇసుక సమస్య జిల్లా వాసులను వీడడం లేదు. తవ్వకం, ఎగుమతి ఛార్జీలతోపాటు రవాణా ఛార్జీలు నిర్మాణదారులకు భారంగా మారాయనేది స్పష్టం. వాటిని తగ్గించేలా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మండల కేంద్రాల్లో ఇసుక డంప్‌లు ఏర్పాటు చేసి వినియోగదారులకు అందిస్తే వినియోగదారులకు కొంతభారం తగ్గే అవకాశం ఉంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇక పశ్చిమగోదావరి జిల్లాలో ఇసుక డంప్ యార్డుల్లో మినహా ర్యాంపుల్లో ఇసుక అందుబాటులో లేకపోవడం అక్కడి వినియోగదారులకు ఇబ్బందిగా మారింది. త్వరలోనే పాలకులు ఈ సమస్యలను పరిష్కరిస్తే జనానికి ఇసుక కష్టాలు, భారం నుంచి విముక్తి లభించే అవకాశం ఉంది.

- వివిఎస్ఎస్‌వి.ప్రసాద్

మీ ఇళ్లను ఇలాగే నిర్మిస్తారా

ఇంజినీరింగ్ అధికారులపై మంత్రి నిమ్మల ఆగ్రహం

ప్రభుత్వాసుపత్రిలో నిర్మాణాలపై తీవ్ర అసంతృప్తి

ప్రజాశక్తి - పాలకొల్లు

'మీ ఇళ్ల నిర్మాణం ఇలాగే చేస్తారా.. పనులు పూర్తవకుండానే శ్లాబ్ లీకేజీలు, నీళ్లు నిలిచిపోవడమేమిటీ అంటూ ఇంజినీరింగ్ అధికారులపై మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. పాలకొల్లులో నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రి పనులను మంత్రి రామానాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మంజూరై రూ.12.60 కోట్లతో చేపట్టిన భవన నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా ఉండటంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారిందని, పనులన్నీ నాణ్యతతో ఉండాలని ఆదేశించి పలు సూచనలు చేశారు. పాత ఆస్పత్రి భవనంలో ఉన్న బాలింతలను పలుకరించి శిశువులను ఎత్తుకుని ముద్దాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల విధ్వంస ఫలితం అమరావతి, పోలవరంలోనే కాదు, పాలకొల్లు ప్రభుత్వాసుపత్రి నూతన భవన నిర్మాణ పనుల్లోనూ కన్పిస్తోందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో భవన నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా సాగాయన్నారు. ప్రారంభించకుండానే శ్లాబ్ నుంచి నీటి లీకేజీనే దీనికి నిదర్శనమన్నారు. ఏడాది కాలంలో పూర్తి కావాల్సిన పనులు వైసిపి పాలనలో ఐదేళ్లయినా పూర్తి కాలేదన్నారు. పనుల పరిస్థితిపై కలెక్టర్ నాగరాణి, వైద్యఆరోగ్య శాఖ కమిషనర్‌కు ఫోన్ చేసి చెప్పారు.

నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలి

కాంట్రాక్టర్‌కు కలెక్టర్ నాగరాణి ఆదేశం

పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిలో నూతన భవనాల నిర్మాణం నెల రోజుల్లో పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్‌ను జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. మంత్రి నిమ్మల రామానాయుడు ప్రభుత్వాసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసి వెళ్లిన అరగంటలోనే కలెక్టర్ అక్కడకు చేరుకుని పనులను తనిఖీ చేశారు. పాత ఆసుపత్రిలో వర్షానికి శ్లాబ్ నుంచి నీరు లీకవుతున్న గదులను పరిశీలించారు. అనంతరం పక్కనే నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రిని ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రి వరండాలో నీరు నిల్వ ఉండడాన్ని గుర్తించి ఆమె ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. నీరు నిలిచిపోకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. జీరో శ్లాబ్ ప్రకారం అలా చేయాల్సి వచ్చిందని ఇంజినీర్లు చెప్పగా, ఇంజినీర్లు చెప్పినట్లే శ్లాబ్ వేసినట్లు కాంట్రాక్టర్ కలెక్టర్‌కు వివరించారు. నీరు నిల్వ లేకుండా పనులు పూర్తి చేసి 30 రోజుల్లో ఆసుపత్రిని అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పాలకొల్లులోని వంద పడకల ప్రభుత్వాసుపత్రి పనులు త్వరలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. పాత ఆసుపత్రిలో నీరు లోనికి రాకుండా తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వైద్య సేవలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు వివరించారు. వంద పడకల ఆసుపత్రి పనులు 80 శాతం పూర్తయ్యాయని, పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేసి నెల రోజుల్లో భవనాలను అప్పగించాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించామన్నారు. పాలకొల్లు పట్టణాభివృద్ధికి అన్ని చర్యలూ తీసుకుంటామన్నారు. తాను తరచూ జిల్లాలో ప్రభుతాసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేస్తానని, వైద్య సేవల్లో లోపాలు కనిపించినా, రోగుల నుండి ఒక్క ఫిర్యాదు వచ్చినా సంబంధిత వైద్యాధికారులు, వైద్య సిబ్బందిపైనా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట ఇంజినీరింగ్ అధికారులు కె.బలరామిరెడ్డి, బివి.గిరి, ఎం.శ్రీనివాసరెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్, వైద్యులు కెవైఎస్.వర్మ, సంతోష్ కుమార్, అనిత, సౌజన్య, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయ కుమారి, డిప్యూటీ తహాశీల్దారు సిహెచ్.రవిరాజు, ఆర్ఐలు కె.వరలక్ష్మి, నాయకులు జివి, పెచ్చెట్టి బాబు, కర్నేని గౌరునాయుడు, బోణం చినబాబు పాల్గొన్నారు.

ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగరాణి

సమాజ సేవే 'ఆశ్రం' లక్ష్యం

నేటి నుంచి ఏడాదిపాటు రజతోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

'ఆశ్రం' (అల్లూరి సీతారామరాజు వైద్యశాస్త్ర అకాడమీ) హాస్పిటల్ స్థాపించి 25 ఏళ్లయిన సందర్భంగా రజతోత్సవ వేడుకలు ఈ నెల 14 నుంచి నుంచి 2025 జులై వరకూ జరుగుతాయని ఆ హాస్పిటల్ డైరెక్టర్ రతిదేవి, డాక్టర్ పార్థసారధి తెలిపారు. మరింత నాణ్యమైన వైద్య విద్యను అందించడం, పరిపూర్ణ ఆరోగ్య సంరక్షణ, సమాజానికి సేవ చేయడమే ఆశ్రం లక్ష్యంగా భవిష్యత్తులోనూ ముందుకు సాగనున్నట్లు వెల్లడించారు. శనివారం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆశ్రం వైద్యకళాశాల 1999లో స్థాపించినప్పటి నుంచి ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతుందన్నారు. 2000వ సంవత్సరంలో ఎంబిబిఎస్ కోర్సు వంద మంది విద్యార్థులతో ప్రారంభించి నేడు 250 మందికి పెరిగిందన్నారు. 2007లో పోస్టు గ్రాడ్యుయేషన్ ఎమ్‌డి, ఎంఎస్ కోర్సులకు అనుమతి పొంది ప్రస్తుతం 158 పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు, రెండు సూపర్ స్పెషాలిటీ కోర్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఇక్కడ చదివిన ఎంతోమంది వైద్యులు ప్రపంచ వ్యాప్తంగా సేవలందిస్తున్నారని తెలిపారు. అంకిత భావం కలిగిన అధ్యాపకుల సహకారంతో వైద్యరంగంలో నూతన ప్రమాణాలు తీసుకురాగలిగామని చెప్పారు. ఎపిలో ప్రయివేటు మెడికల్ కళాశాలల్లో జాతీయ వైద్య మిషన్ ద్వారా ప్రాంతీయ వైద్య విద్య, సాంకేతిక కేంద్రంగా గుర్తించబడిన ఏకైక వైద్యకళాశాల ఆశ్రం మాత్రమేనని వివరించారు. ఆశ్రంలో మెడికల్ కళాశాలతోపాటు నర్సింగ్, పారామెడికల్ విద్యాసంస్థలను సమాజసేవే లక్ష్యంగా నడుపుతున్నట్లు తెలిపారు. డాక్టర్ గోకరాజు గంగరాజు దార్శనికతే ఆశ్రం అభివృద్ధికి మూలమని చెప్పారు. ఛైర్మన్ గోకరాజు గంగరాజు పుట్టినరోజు, రజతోత్సవ వేడుకలను ఆదివారం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత, మాజీ సొసైటీ డైరెక్టర్లు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రముఖులతో ప్రారంభోత్సవ కార్యక్రమం, గోకరాజు గంగరాజు సత్కార కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

రజతోత్సవాలను పురస్కరించుకుని ఏడాదిపాటు అనేక ఆరోగ్యసేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. వైద్యశాస్త్రంలో నూతన ఆవిష్కరణలపై జాతీయ, రాష్ట్రస్థాయి సదస్సులు, వర్క్‌షాపులు నిర్వహిస్తామన్నారు. సమీప గ్రామ, పట్టణాల్లో పేదలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, వైద్యం అందించనున్నట్లు తెలిపారు. అవసరమైన పేదలకు వంద శస్త్రచికిత్సలు, ప్రసవాలు, డెలివరీ బేబీకి మామ్‌కిట్ అందిస్తామని వివరించారు. తక్కువ ధరకు నాణ్యమైన శస్త్రచికిత్స సేవలందించడం, రూ.90 వేలకు కీళ్లమార్పిడి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. పూర్తిరాయితీతో డయాగ్నోస్టిక్ సేవలు కొనసాగుతాయన్నారు. పూర్వవిద్యార్థుల సమ్మేళనం, వైద్యరంగంలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవార్డులు ఇస్తామన్నారు. జర్నలిస్టులకు వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఆశ్రం రజతోత్సవ వేడుకలు భవిష్యత్తు ఆవిష్కరణలకు, సమాజసేవలకు మరింత మార్గం చూపుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అంజిరెడ్డి, ప్రిన్సిపల్ సిహెచ్.శ్రీనివాసరావు, సిఇఒ హనుమంతరావు, సిఒఒ రాజన్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - భీమవరం

పట్టణంలోని 12వ వార్డు వైఎస్ఆర్ కాలనీలో స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలని, డ్రెయినేజీ వాటర్ పంపింగ్ ద్వారా మురుగునీరు తోడాలని సిపిఎం పట్టణ నాయకులు ఎం.వైకుంఠరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వైఎస్ఆర్ కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో డ్రెయినేజీ, తాగునీటి సమస్యను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు ఎం.వైకుంఠరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాలనీ ఏర్పడి 15 సంవత్సరాలు దాటినా ఇంతవరకూ అక్కడ సరైన తాగునీరు అందించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు సంవత్సరానికి వేలాది రూపాయలు పన్నులు కట్టించుకున్న ప్రజలకు సరైన తాగునీరు గానీ డ్రెయినేజీ గాని ఏర్పాటు చేయలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీరు వెళ్లే మార్గం లేక, డ్రెయినేజీ సరిగ్గా లాగక ఇళ్లల్లోకి నీరు చేరుతోంబదని తెలిపారు. దీంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. వైఎస్ఆర్ కాలనీలో మురుగునీరు లాగడానికి పంపింగ్ ఏర్పాటు చేశారు గానీ రెండు మోటార్లు ఉండగా ఒకటి మాత్రమే పనిచేస్తోందని, దాని వల్ల సరిగ్గా నీరు లాగడం లేదని ఆయన తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి పోయిన మోటార్‌ను బాగు చేయించి, ఒక మనిషిని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పరిశుభ్రమైన తాగునీరు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.మంగతాయారు, ఎర్రంశెట్టి నాగమణి, శ్రీను, రమణ, లక్ష్మి, తాతారావు, పెద్దిరాజు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు

గుర్రపుడెక్క తొలగింపు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని రుస్తుంబాద, సీతారామపురం పంట పొలాల్లోని డ్రెయిన్ కాలువలోని తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులను నరసాపురం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ నాయకర్ మాట్లాడుతూ పంట కాలువలను ప్రక్షాళన చేసి శివారు భూములకు కూడా సాగునీరందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, కలవకొలను తాతాజీ, ఆకన చంద్రశేఖర్, కొవ్వెల రవీంద్ర, వాతాడి కను, వలవల నాని, బందెల రవీంద్ర, గుబ్బల నాగరాజు, గుబ్బల మర్రాజు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెంటపాడు

గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు తెలిపారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో జ్వరాల ప్రాతిపదికన పారిశుధ్య కార్యక్రమాలను నియమించాలని, ప్రతి గ్రామానికి డంపింగ్ యార్డు ఏర్పాటు చేయాలని కోరారు. డంపింగ్ యార్డులు లేని కారణంగా రోడ్ల పక్కన కాలువల పక్కన శ్మశానవాటికల్లో ప్రజలు సంచరించే ప్రదేశాల్లో చెత్త వేస్తున్నారని తెలిపారు. గ్రామంలో రక్షిత నీటి పథకం వాటర్ ట్యాంకులు ఫిల్టర్ బెడ్లు లేక నీరు తాగడానికి పనికిరావడం లేదని, దీంతో నాంది ఫౌండేషన్ నుంచి టిన్ను రూ.పది నుంచి రూ.20 వరకూ కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనగంటి దుర్గ, పి.వెంకటేశ్వరరావు, ఎస్.రాజు పాల్గొన్నారు.

'నడుస్తున్నది ప్రజా ప్రభుత్వం'

ప్రజాశక్తి - పెనుమంట్ర

ప్రస్తుతం రాష్ట్రంలో టిడిపి కూటమి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నడుస్తోందని దేవాంగ బిసి సాధికారిక సమితి నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ రొబ్బి భాస్కరరావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే తమదైన ముద్ర సుస్పష్టం చేసుకుందన్నారు. పేదవాడికి అతి తక్కువ ధరకు ఆకలి తీర్చే అన్నపూర్ణ లాంటి పథకం అన్నా క్యాంటీలను ఆగస్టు 15న తేదీ నుంచి ప్రారంభించడం వంటి ప్రకటనలతో పేద, మధ్య తరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్ మృతిపై విచారణ జరపాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం గోపాలవారిపాలెంలో ఒత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్‌కు న్యాయం చేయాలని, అతని ఉద్యోగానికి ఆటంకాలు ఏర్పరచి, దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్షుడు తేలి.శాంతి స్వరూప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ 18 సంవత్సరాలుగా చాలీచాలని జీతంతో ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వహించారని, అయితే కొంతమంది అధికారులు, నాయకులు కలిసి విధి నిర్వహణకు అడ్డు తగిలారని దీంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం, రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్, మహేష్ రెడ్డి, ఏసు రత్నం, కోటి, సుభాషిని పాల్గొన్నారు.

మార్టేరులో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఆగస్టు 15న రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పున్ణప్రారంభం అవుతున్న అన్నా క్యాంటీన్ల పరంపరలో ఒక క్యాంటీన్‌ను ఆచంట నియోజకవర్గం పరిధిలోని మార్టేరు సెంటర్లో ఏర్పాటు చేయాలని నాలుగు మండలాలకు చెందిన నిరుపేదలు, అన్నార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. పెనుమంట్ర, పోడూరు, పెనుగొండ, ఆచంట మండలాల ప్రజలు మార్టేరు సెంటర్ సెంటర్ మీదుగా ప్రయాణాలు సాగిస్తుంటారు. పాలకొల్లు, తణుకులో తప్ప ఈ ప్రాంతంలో అన్నా క్యాంటీన్ లేనందున మార్టేరులో ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయోగకరమని ప్రజలు కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సీతారామపురంలో కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలో శనివారం ఉపాధి హామీ పథకంలో భాగమైన కేంద్ర జల శక్తి అభియాన్ నోడల్ అధికారి ఢిల్లీ నుంచి వచ్చిన జితేంద్ర సింగ్, మౌనిక సింగ్ బృందం సీతారాంపురం సౌత్, సీతారాంపురం నార్త్, యర్రంశెట్టివారిపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఉపాధి హామీ చట్టంలో అభివృద్ధి పర్చిన ఉద్యానవనాలను, పెదలంక గ్రామ పంచాయతీ వద్ద అభివృద్ధి పర్చిన ప్లాంటేషన్, మల్లవరం, పెదలంక గ్రామ పంచాయతీ, అమృత్ సరోవర్‌లో భాగంగా అభివృద్ధి పర్చిన తాగునీటి చెరువును పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ వేతన కూలీలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.ప్రభాకర్, ఎంపిడిఒ వికె.వీరభద్రరావు, ఉపాధి హామీ ఎపిఒ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొగల్తూరు : జల శక్తి అభియాన్ కేంద్ర బృందం సభ్యులు శనివారం మండలంలోని పేరుపాలెం నార్త్, పేరుపాలెం సౌత్ గ్రామాల్లో పర్యటించారు. కేంద్ర జలశక్తి అభియాన్ పథకంలో భాగంగా గ్రామాల్లో తవ్విన కాలువలు, చేపట్టిన పూడిక పనులను పరిశీలించారు. కేంద్ర నోడల్ బృందం సభ్యులు వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ జితేంద్రసింగ్‌తో కలిసి సభ్యులు పర్యటించారు. ఎవెన్యూ ప్లాంటేషన్లో బాగంగా మొక్కలు నాటడం, మొక్కల పెంపకాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేరుపాలెంనార్త్ పంచాయతీలోని పిడకలవారిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడారు. కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన శాస్త్రవేత్త మౌనిక సింగ్, కేంద్ర జలశక్తి అభియాన్ నోడల్ అధికారి ఎం.ప్రభాకరరావు, ఎంపిడిఒ బాబ్జిరాజు, ఇఒపిఆర్‌డి నవీన్ కిరణ్ పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలకు వెళ్లి..

ప్రజాశక్తి - ఆచంట

ఎంతో ఆనందంగా ఆచంట పెద్దపేటలో ఉన్న తమ బంధువుల ఇంటికి పుట్టినరోజు వేడుకలకు వెళ్లి విగతజీవిగా ఇంటికి తిరిగొచ్చిన సంఘటన మండలంలో పెనుమంచిలిలో చోటుచేసుకుంది. పెనుమంచిలి పంచాయతీ పరిధి ఇసుక గరువు గ్రామానికి చెందిన దింపు కార్మికుడు కరిణ సుందర్‌రావు (54) శనివారం మధ్యాహ్నం ఆచంట పెద్దపేటలో తమ బంధువుల పుట్టినరోజు వేడుకలకు హాజరై భోజనం చేసి విశ్రాంతి తీసుకుని సాయంత్రం మోటార్ సైకిల్‌పై పెనుమంచిలి వెళ్లే క్రమంలో ఆచంట పంచాయతీ పరిధి కవురుపాలెం వద్ద గుర్తుతెలియని కారు ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన అతనిని స్థానికులు 108పై తరలిస్తుండగా పోడూరు మండలం తూర్పు పాలెం వెళ్లేసరికి మార్గమధ్యలో మృతి చెందినట్లు 108 సిబ్బంది ధ్రువీకరించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుడు కుమారుడు ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజ్ కుమార్ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఎలక్ట్రీషియన్ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - వీరవాసరం

వీరవాసరం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలక్ట్రీషియన్ అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఎస్ఐ రమేష్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. అండలూరు గ్రామానికి చెందిన ప్రయివేటు ఎలక్ట్రీషియన్ షేక్ సయ్యద్‌బాజీ (44) శనివారం తమ్మినీడివారిపాలెంలో గన్నమనీడి లక్ష్మణ్‌కు చెందిన రొయ్యల చెరువు వద్దకు కరంటు మరమ్మతు పని నిమిత్తం వెళ్లాడు. ఈ క్రమంలో మృతుడు ఎలక్ట్రికల్ కెపాసిటర్ చేంజింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కరంటు షాకుకు గురవడంతో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడు భార్య అమీనాబేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ తెలిపారు.

ఇలపర్రు విఆర్ఎ మృతి

ప్రజాశక్తి - పెనుగొండ

మండలంలోని ఇలపర్రు గ్రామ రెవిన్యూ సహాయకుడు యార్లగడ్డ ఏసోబు (63) శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారున. ఈ సందర్భంగా ఆర్ఐ కిరణ్ మాట్లాడుతూ ఏసోబు మృతి రెవెన్యూ శాఖకు తీరని లోటని అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

శ్రేష్టలో మెరిసిన గురుకుల విద్యార్థులు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అంబేద్కర్ పెదతాడేపల్లి గురుకుల పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు శ్రేష్ట ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి మొదటి విడత కౌన్సెలింగ్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని కార్పొరేట్ పాఠశాలల్లో సీట్లు సాధించారని ప్రిన్సిపల్ రాజారావు అన్నారు. శనివారం పాఠశాలలో సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజారావు మాట్లాడుతూ పాఠశాల నుంచి ఈ పరీక్షకు 139 మంది విద్యార్థులు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారన్నారు. స్కీమ్ ఫర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఫర్ స్టూడెంట్స్ ఇన్ హైస్కూల్ టార్గెటెడ్ ఏరియాస్ (శ్రేష్ట) విజయం సాధించిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఉన్నత విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడే పాఠశాలల్లో విద్యార్థులకు ప్రవేశం కల్పించబడుతుందన్నారు. విద్యతో పాటు ఉచిత వసతి, భోజనం అందిస్తారని తెలిపారు. కేరళ రాష్ట్రంలో 12 మంది విద్యార్థులు, ఆంధ్రప్రదేశ్‌లో ముగ్గురికి సీట్లు లభించాయని తెలిపారు. రానున్న కాలంలో దేశాభివృద్ధిలో భాగస్వామ్యులయ్యే విధంగా ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం సీట్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ రాజారావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రతాప్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్మూలనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - గణపవరం

గ్రామంలో పారిశుధ్య నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు గ్రామ సర్పంచి ఆదిమూలం శ్రీనివాస్ శనివారం చెప్పారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో పారిశుధ్యంపై గ్రామ సర్పంచులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి పెట్టాలని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పిలుపు మేరకు తమ గ్రామంలో డ్రెయినేజీల్లో ఉన్న పూడిక తొలగించినట్లు చెప్పారు. డ్రెయినేజీలు లేని చోట కచ్చా డ్రెయినేజీలు ఏర్పాటు చేసి మురుగు నీరు పోయే విధంగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అంటు రోగాలు ప్రబలకుండా ప్రతి వీధిలోనూ బ్లీచింగ్ వేస్తున్నట్లు తెలిపారు. అలాగే దోమల నివారణకు దోమల మందు పిచికారీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తానేటి జోగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త చట్టాలు ప్రమాదకరం : ఐలు

ప్రజాశక్తి - తణుకు

భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులను, స్వేచ్ఛ, సమానత్వం, వాక్ స్వాతంత్ర్యం వంటి హక్కులను కల్పించిందని, వాటికి కొత్త చట్టాల వల్ల ప్రమాదం ఏర్పడిందని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఉభయగోదావరి జిల్లాల ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి అన్నారు. శనివారం తణుకు బార్ అసోసియేషన్ హాల్లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఉభయగోదావరి జిల్లాల కమిటీ సమావేశం ఎస్ఎన్ జాజువుద్దీన్‌బాబా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ కొత్త క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా ఉభయగోదావరి జిల్లాల్లో సదస్సులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. చట్టాలను ఆమోదించే ముందు ప్రజలతో గాని, న్యాయవాదులతో గాని కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపకుండా ఆమోదించిన చీకటి చట్టాలన్నారు. రాబోయే కాలంలో ప్రభుత్వాన్ని విమర్శించే వారిపై దేశద్రోహం కేసులు పెట్టే అవకాశాలు ఉన్నాయని, అధికార పార్టీ వారు విచ్చలవిడిగా అధికారాన్ని దుర్వినియోగం చేసినా, ప్రశ్నిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి సంకెళ్లతో ఊరేగించే పరిస్థితులు వస్తున్నాయన్నారు. చట్టాలు ప్రజల జీవన విధానానికి అనుగుణంగా ఉండాలని, వారి హక్కులను హరించే విధంగా ఉండరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తణుకు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ట్రెజరర్ పి.వేణుగోపాలచౌదరి, జిల్లా కమిటీ సభ్యులు పివిపి లక్ష్మి, విజయభాస్కర్ పాల్గొన్నారు.

సాధారణ వ్యక్తిలా హోటల్‌లో మంత్రి నిమ్మల టిఫిన్

నరసాపురం:పట్టణంలోని హోటల్‌లో రాష్ట్ర జన వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు సాధారణ మనిషిలా శనివారం టిఫిన్ చేశారు. పాలకొల్లు నుంచి విజయవాడ వెళ్తుండగా మార్గమధ్యంలో నరసాపురం తేజ టిఫిన్ సెంటర్లో కారు ఆపి టిఫిన్ చేశారు. ఆయన రాకతో హోటల్‌లో ఉన్న వారంతా అవ్వాక్కయ్యారు. హోటల్లోని కస్టమర్లతో కాసేపు ముచ్చటించారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నరసాపురం

మహిళా మార్టు నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎంఎల్‌ఎ

మహిళలు స్వశక్తితో ఎదిగి, దేశ ఆర్థిక ప్రగతికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. పట్టణంలోని మొగల్తూరు రోడ్డులో ఉన్న మహిళా మార్ట్‌ను శనివారం జిల్లా కలెక్టర్ నాగరాణి, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్‌తో కలిసి పరిశీలించారు. మహిళా మార్ట్‌ను నిర్వహిస్తున్న మహిళలతో ఆమె మాట్లాడారు. రోజుకు ఎంత వ్యాపారం జరుగుతోంది అడిగి తెలుసుకున్నారు. గతంలో స్టేట్ లెవెల్ స్కాచ్ అవార్డు సైతం అందుకున్నట్లు డ్వాక్రా మహిళలు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం మహిళా సమాఖ్యపై విఒఎలతో జరిగిన సమావేశంలో కలెక్టర్, ఎంఎల్‌ఎ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1994, 95 సంవత్సరంలో డ్వాక్రా గ్రూపులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి డ్వాక్రా గ్రూపులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ మహిళా గ్రూపులు దేశవ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందని, మన రాష్ట్రంలో డ్వాక్రా గ్రూపులకు చాలా చరిత్ర ఉందని ఆమె అన్నారు. సొసైటీ మన ఊరు మన సమస్యలపై అవగాహన కలిగి అభివృద్ధిపై ఆలోచించే విధంగా ఉండాలన్నారు. ఎంఎల్‌ఎ నాయకర్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్, టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు పొత్తూరి రామరాజు, డిఆర్‌డిఎ పీడీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం పట్టణంలోని మొగల్తూరు రోడ్డులో ఎస్‌హెచ్‌జి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిఎంసియును కలెక్టర్ నాగరాణి, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్‌తో కలిసి పరిశీలించారు. అధికారులు, మిల్క్ సెక్రటరీలు, బిఎంసియుల నిర్వాహకులు కలిసికట్టుగా పనిచేసి వ్యాపారం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్, పొత్తూరి రామరాజు, పిడిఆర్‌డి ఎఎంఎస్ఎస్ వేణుగోపాల్, మిల్క్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఒపిఎస్‌ను అమలు చేయాలి

ప్రజాశక్తి - పెనుమంట్ర

జిపిఎస్ అమలు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయడానికి ఈ నెల 16న జరిగే క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు కోరారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో కూటమి విజయానికి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ సహకరించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ఒపిఎస్ అమలు చేసేందుకు సంవత్సరంలోపు కమిటీ వేసి నిర్ణయం తీసుకుంటామని జనసేన అధ్యక్షులు డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు హామీ ఇచ్చారని, ఇప్పుడు జిపిఎస్ అమలు చేస్తూ ఆర్థిక శాఖ నుండి ఆదేశాలివ్వడం పట్ల ఈ రాష్ట్రంలోని సిపిఎస్ ఉద్యోగులందరూ తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఒపిఎస్ అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

తణుకు:జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బివి.నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఎపిటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు ఎ.వీరభద్రరావు అధ్యక్షతన జరిగింది. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు జిపిఎస్ విధానాన్ని కొనసాగిస్తూ గెజిట్ నోటిఫికేషన్ కొత్త ప్రభుత్వం జారీ చేయడం పట్ల ఎపిటిఎఫ్ సంఘం తీవ్ర అభ్యంతరాన్ని తెలియజేసింది. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి ఐ.రాజగోపాల్ మాట్లాడుతూ 117 జిఒను రద్దు చేసి చేసి 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోనే కొనసాగించాలన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు పిఎస్‌వి.ప్రసాదరావు మాట్లాడారు. అనంతరం ఉండ్రాజవరం ప్లస్-2లో పిజిటిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కోట రామప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. సమావేశంలో నాయకులు వి.రామ్మోహన్, కె.రాంబాబు, జనార్ధనస్వామి, జయరాజు, పెద్దిరాజు, అంజిబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి బిఎస్ రావు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యా వ్యవస్థలో ఒక విలక్షణ శైలితో విద్యాలయాలు నెలకొల్పి లక్షలాది విద్యార్థులకు విద్యనందించిన మహోన్నత వ్యక్తి బిఎస్.రావు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి.ప్రసాద్ కొనియాడారు. ముందుగా ఉపాధ్యాయులు బిఎస్.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నయ్, హైదరాబాద్ వంటి నగరాలకే పరిమితమైన విద్యా విధానాన్ని విజయవాడకు తీసుకొచ్చిన ఘనత బిఎస్.రావుకే దక్కుతుందని, నేడు ఐఐటిలను తీర్చే సంస్థగా శ్రీ చైతన్య ముందు వరుసలో నిలిచిందని ఎజిఎం సుంకర పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగార్జున, సిబ్యాచ్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ, రీజనల్ కోఆర్డినేటర్ రామారావు, ప్రయిమరీ ఇన్‌ఛార్జి శ్రీలక్ష్మి, ప్రీప్రైమరీ ఇన్‌ఛార్జి స్వరూప, ఉపాధ్యాయులు బిఎస్ రావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

గ్రామదేవతలకు సారె మహోత్సవం

ప్రజాశక్తి - కాళ్ల

గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆషాడం సారె ఇవ్వడం గ్రామస్తులు ఆనవాయితీని కొనసాగించడం అభినందనీయమని అనంతపురం అర్బన్ ఎంఎల్‌ఎ దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ సతీమణి శ్రీలక్ష్మి అన్నారు. ఏలూరుపాడు గ్రామ దేవతలు పోలేరమ్మ, కొండాలమ్మ మహాలక్ష్మమ్మ, పుంతలో ముసలమ్మ, ఎల్లమ్మ, కనక దుర్గాదేవి అమ్మవార్లకు శనివారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ దేవతలకు మహిళలు పెద్దఎత్తున బిందెలతో ఆషాడం సారెతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో అనంతపురం ఎంఎల్‌ఎ దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, ఉండి మాజీ ఎంఎల్‌ఎ మంతెన రామరాజు సతీమణి మంతెన సుష్మా, గ్రామ సర్పంచి జగ్గరాజు, మాజీ సర్పంచి ఆంజనేయరాజు, దాట్ల శ్రీనివాసరాజు, దాట్ల సురేస్ రాజు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ అన్నసమారాధన నిర్వహించారు. పడమట సుబ్బయ్య, సతీష్ పలువురు దాతల సహకారంతో 100 లీటర్ల పాలు యాత్రికుల కోసం అందజేశారు.

మహారాజశ్రీ కాకినాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No.1684/2022 in A.S.No.137/2016

Between:

శ్రీ కోరంగేశ్వరస్వామి టెంపుల్, కోరంగి గ్రామం, Rep. by its Executive Officer ...అప్పిలెంట్/పిటిషనర్

మరియు

చంద్రాల గణేశ్వరరావు (died) & వగైరాలు ...రెస్పాండెంట్స్/రెస్పాండెంట్స్

To: రెస్పాండెంట్స్:

R2: శ్రీమతి చంద్రాల శేషారత్నం, W/o. గణేశ్వరరావు, C/o. చిలకా వెంకటేశ్వరరావు, చిన్నయ్యగూడెం, పశ్చిమగోదావరి జిల్లా.

R3: శ్రీమతి యార్లగడ్డ సూర్యకుమారి, W/o. శ్యామ్‌కుమార్, సిద్ధార్థ నగర్, విజయనగరం బస్‌స్టాండ్ దగ్గర, మెయిర్‌రోడ్, విజయనగరం-531202, (A.P.)

R4: శ్రీమతి కోరంగి అరుణ, W/o. సతీష్, M.G. రోడ్, చంద్రమౌళిపురం, శ్రీరామ్ నగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ - 520 010

పై నెంబరు అప్పీల్‌లో 1వ రెస్పాండెంట్ చంద్రాల గణేశ్వరరావు గారు చనిపోయినందున వారి వారసులైన మిమ్ములను చేర్పించమని కోరుచూ దాఖలుచేసిన పిటిషన్‌పై మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.**22-07-2024** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమందు విచారించి తీర్మానించడమగును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

మిత్తిపాటి వెంకట విశ్వేశ్వర సుబ్రహ్మణ్యం
అడ్వకేట్, డో.నెం.2-46-7
విళ్ళవారి వీధి, వెంకట్‌నగర్
కాకినాడ 13-07-2024 **కాకినాడ - 533 003**

CHANGE OF NAME

I, **GANNABATHULA RAJA** S/o. Gannabathula Dharmarao resident of D.No. 17-1-19/A, Gogulamma Temple Street, Ward-28, Rustumbada, Narasapuram, W.G.Dt. A.P. I have changed my name from **GANNABATHULA RAJU** (Old name) to **GANNABATHULA RAJA** (New name) hence forth I am being called **GANNABATHULA RAJA** S/o. Gannabathula Dharmarao for all purposes.

దస్తావేజులు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, పెనుమంట్ర మండలం, మార్టేరు గ్రామ కాపురస్తులు మల్లిడి సత్యనారాయణ రెడ్డి గారి కుమారుడు వెంకటరెడ్డి అను నేను నా మేనమామ గారైన తూర్పు గోదావరి జిల్లా, పెదపూడి మండలం, గొల్లలమామిడాడ గ్రామ కాపురస్తులు లేటు సత్తి రామారెడ్డి గారి కుమారుడు గోపాల్ రెడ్డి గారికి చెందిన ఒరిజినల్ ఇంటి దస్తావేజులు నెం. 1554/1996 ను జిరాక్స్ తీయించుటకు మార్టేరులో మా ఇంటి వద్ద నుండి మోటార్ సైకిల్‌పై జిరాక్స్ షాపునకు వెళు తుండగా దారి మధ్యలో ఎక్కడో పడిపోయినవి.

అడ్రస్: మల్లిడి వెంకటరెడ్డి
తండ్రి: సత్యనారాయణరెడ్డి
డో.నెం. 3-139/2, పుంత రోడ్
మార్టేరు, సెల్: 9032831585

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2nd Additional Junior Civil Jodge (Junior Divison) వారి కోర్టులో, తాడేపల్లిగూడెం

E.P. No. 9/2024 in **O.S. No. 57/2020**

బిట్వీన్:

రెడ్డి సత్యనారాయణ ...*DHR/ Plaintiff*

అండ్

మద్దుకూరి నాగేశ్వరరావు ...*JDR/ Defendant*

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఆస్తివేలం ప్రకటన

పై నెంబరు డిక్రీ బాకీ గాను ప్రతివాది/J.D.R తాలుకా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థి **ది. 05-08-2024 వ తేదిన ఉదయం గం. 10:30 ని॥లకు** లగాయతు పై కోర్టులో వేలం వేయబడును. షరుతులు తెలుసుకొని పాడుకొనవలెను.

షెడ్యూల్: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, జగన్నాదపురం గ్రామం తాలుకా వ్యవసాయ భూమి bearing R.S. No. 115 to an extent of Ac. 0-60 Cents of Agriculture land bounded by:
EAST: Talla Venkateswarao`s Land
SOUTH: Maddhukuri Ramarao`s Land
WEST: Land of Siddhina Sirisha
NORTH: Siddhina Venkataswararao`s Land & etc. Land

పై హద్దుల మధ్య *Ac. 0-60 cents* గల వ్యవసాయభూమి సమస్త ఈజుమెంటు హక్కులతో సహా.

వాది/D.H.R వాల్యూ/కిమ్మత్తు: రూ. 10,00,000/-లు
అమీనా వాల్యూ/కిమ్మత్తు రూ. 20,00,000/-లు

MUTYALA SUNIL KUMAR
Advocate for D.H.R
Tadepalligudem

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 118/2019

బిట్వీన్:

విజయా బ్యాంక్ ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా నరసాపురం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, నరసాపురం **-వాది**

అండ్

పాలపర్తి రాజ్‌కుమార్ అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:

D-2: రావి లీలాకృష్ణ, S/o. కృష్ణమూర్తి, డోర్ నెం. 2-31 (3), ఉత్తరపాలెం వల్లూరు, ఆచంట మండలం, ప॥గో॥జిల్లా - 534269.

మీరు వాది విజయా బ్యాంక్ (ప్రస్తుతం బ్యాంక్ ఆఫ్ బరోడా), నరసాపురం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 19-07-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:19-07-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 115/2020

బిట్వీన్:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

అండ్

వేముల ఎర్రయ్య అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: వేముల ఎర్రయ్య, S/o. సూరన్న, డోర్ నెం. 4-125, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా - 534268.

D-2: వేముల కేదారేశ్వరి, W/o. ఎర్రయ్య, డోర్ నెం. 4-125, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా - 534268.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 19-07-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:19-07-2024 ఫోన్: 08814-274628

పదవ తరగతి ఒరిజినల్ మార్క్స్ మెమో పడిపోయినది

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం పెదమల్లం పంచాయతీ పరిధి పెదమల్లం లంక గ్రామానికి చెందిన బీర చిన్న మాచిరాజు S/o.బీర కృష్ణ కు చెందిన పదవ తరగతి ఒరిజినల్ మార్క్స్ మెమో పడి పోయినది. జెడ్‌పిపి హై స్కూల్ మామిడి కుదురు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో 2015 సంవత్సరం సంబంధించి రూల్ నెంబర్ 1509127139, రెగ్యులర్ pc/09/08256/0106815/2. కలిగిన ఎస్ ఎస్ సి ఒరిజినల్ మార్క్ లిస్టు కవర్లో పెట్టుకుని మోటార్ సైకిల్‌కి తగిలించుకొని తేదీ **26-06-2024**న పెదమల్లం లంక నుంచి మోటార్ సైకిల్ పై జిరాక్స్ నిమిత్తం ఆచంట వస్తుండగా మార్గ మధ్యలో ఎస్ ఎస్ సి ఒరిజినల్ మార్క్ లిస్ట్ పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు సంప్రదించగలరు.

అడ్రస్ : బీర చిన్న మాచిరాజు, S/o.బీర కృష్ణ, డోర్‌నెం. 3-33, పెదమల్లం లంక ఆచంట మండలం పశ్చిమగోదావరి జిల్లా. పిన్ కోడ్ : 534269. సెల్.7893581953.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 70/2020

బిట్వీన్:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

అండ్

వేముల లక్ష్మణ అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: వేముల లక్ష్మణ, S/o. మోహనరావు, డోర్ నెం. 4-115, 4వ బ్లాక్, గగ్గిపర్రు, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా - 534268.

D-2: వేముల సావిత్రి, W/o. లక్ష్మణ, డోర్ నెం. 4-115, 4వ బ్లాక్, గగ్గిపర్రు, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా - 534268.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 19-07-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:19-07-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 114/2020

బిట్వీన్:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

అండ్

వేముల సుబ్బలక్ష్మి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: వేముల సుబ్బలక్ష్మి, W/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా - 534268.

D-2: వేముల చిరంజీవి డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా - 534268.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 19-07-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:19-07-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 116/2020

బిట్వీన్:

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**

అండ్

వేముల దుర్గా మల్లేశ్వరి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:

D-1: వేముల దుర్గా మల్లేశ్వరి, W/o. చంద్రశేఖర్, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా - 534268.

D-2: వేముల కేదారేశ్వరి, W/o. ఎర్రయ్య, డోర్ నెం. 4-125, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా - 534268.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 19-07-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది:19-07-2024 ఫోన్: 08814-274628